విలియమ్స్‌విల్లే సెంట్రల్ స్కూల్ డిస్ట్రిక్ట్
పరధ్యానం-రహిత స్కూల్ జోన్‌లు

1. జనరల్ విధానం

- అన్ని రకాల బోధన మరియు బోధనేతర సమయాలు (ఉదా., హోమ్‌రూమ్, భోజన సమయం, విశ్రాంతి సమయం, స్టడీ హాల్‌లు, పాసింగ్ సమయం)తో సహా, పాఠశాల రోజు మొత్తం (ప్రారంభ గంట నుండి చివరి గంట వరకు) సమయంలో, విద్యార్థులు వారి వ్యక్తిగత, ఇంటర్నెట్-సహాయక పరికరాలు మరియు సంబంధిత హెడ్‌ఫోన్లు/హెడ్‌సెట్లు (బ్లూటూత్‌తో ఎనేబుల్ కాగలిగిన యాక్సెసరీలు) ఉపయోగించడం నిషేధించడమైనది. వ్యక్తిగత, ఇంటర్నెట్-సహాయక పరికరాలు అనేవి ఇక్కడ పేర్కొన్న వాటికే పరిమితం కాకుండా, ఇవి కూడా వాటిలో భాగంగా ఉంటాయి: స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్‌లు, స్మార్ట్‌వాచీలు, ల్యాప్‌టాప్‌లు, గేమింగ్ కన్సోల్‌లు, ఫిట్‌బిట్‌లు, Google గ్లాసెస్, VR హెడ్‌సెట్‌లు, MP3 ప్లేయర్‌లు, ఐపాడ్‌లు మరియు ఐప్యాడ్‌లు.

2. డివైజ్ స్టోరేజ్

ఎలిమెంటరీ స్థాయి:

- పాఠశాల ప్రారంభంలో భవనంలోకి ప్రవేశించినప్పటి నుండి పాఠశాల ముగిసి, భవనం నుండి నిష్క్రమించే వరకు విద్యార్థులు వారి పరికరాలను హోమ్‌రూమ్‌లో టీచర్-నిర్దేశిత స్టోరేజీ సిస్టమ్‌లో పెట్టాలి, ఆఫ్ చేయాలి.

మిడిల్ మరియు హైస్కూల్ స్థాయి:

- పాఠశాల రోజు సమయంలో పరికరాలను ఆఫ్ చేసి, లాకర్‌లో పెట్టి, తాళం వేయాలి.

3. విధానానికి మినహాయింపులు

క్రింది పరిస్థితుల్లో విద్యార్థులు వారి వ్యక్తిగత, ఇంటర్నెట్-సహాయక పరికరాలను ఉపయోగించవచ్చు:

- టీచర్ అధికారం ఇచ్చినప్పుడు - ఒక నిర్దిష్ట విద్యా ప్రయోజనం కోసం (వ్యక్తిగతంగా స్వంతమైన ల్యాప్‌టాప్‌లతో సహా)
- ఆరోగ్య సంరక్షణ అవసరాలు - వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య పరిస్థితులు లేదా వైద్య ప్రయోజనాలు ట్రాక్ చేయడం కోసం అవసరమైన విధంగా *(ఉదాహరణ: మధుమేహ పర్యవేక్షణ)*
- అత్యవసర పరిస్థితుల్లో బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ ఆదేశాల మేరకు
- అనువాద సేవలు - ఇంగ్లీషు భాష నేర్చుకునే వారికి అవసరమైన మేరకు
- కుటుంబ సభ్యుడి క్షేమం కోసం బాధ్యత వహించే విద్యార్థి సంరక్షకులుగా ఉన్నప్పుడు సందర్భానుసారంగా. స్కూల్ సోషల్ వర్కర్, పాఠశాల కౌన్సెలర్ లేదా స్కూల్ సైకాలజిస్ట్ సమీక్ష మరియు నిర్ణయం తర్వాత మాత్రమే అలాంటి సౌలభ్యం అనుమతించబడుతుంది.

- చట్టం ప్రకారం అవసరమైనప్పుడు - చట్ట ప్రకారం, ఆ పరికర వినియోగం తప్పనిసరి అయినప్పుడు
- IEP/504 ప్లాన్‌లు - విద్యార్థి వ్యక్తిగత విద్యా ప్రణాళిక (IEP)లో లేదా 504 ప్లాన్‌లో పేర్కొని ఉన్నప్పుడు *(పరిమిత పరిధిలో. ఒక నిర్మాణాత్మక ప్రక్రియ అభివృద్ధి చేయబడుతుంది.)*

4. పాఠశాల జరిగే సమయంలో తల్లిదండ్రులు వారి పిల్లల్ని సంప్రదించడం కోసం కమ్యూనికేషన్ పద్ధతులు

- తల్లిదండ్రులు వారి చిన్నారికి మెసేజ్ అందించడం కోసం మెయిన్ ఆఫీస్‌కి కాల్ చేయవచ్చు. అదనంగా, తమ తల్లిదండ్రులు/సంరక్షకులకి కాల్ చేయడానికి కార్యాలయంలోని పాఠశాల ఫోన్ (లేదా తరగతి గదిలో ఫోన్ అందుబాటులో ఉన్నప్పుడు మరియు సముచితమైనప్పుడు) విద్యార్థులు ఉపయోగించవచ్చు.
- తగిన వయసు కలిగిన పిల్లల విషయంలో, తల్లిదండ్రులు వారి చిన్నారికి WITS మెయిల్ కూడా పంపవచ్చు

పేరెంట్ నోటిఫికేషన్: పాఠశాల రోజులో తమ చిన్నారితో సంప్రదించడం కోసం అందుబాటులో ఉన్న పద్ధతులు గురించి తల్లిదండ్రులు రాతపూర్వక నోటిఫికేషన్ (ఫ్యామిలీ హ్యాండ్‌బుక్, స్కూల్ వెబ్‌సైట్, WITS హోమ్‌పేజీ, డిస్ట్రిక్ట్ వెబ్‌సైట్, డిస్ట్రిక్ట్ యాప్, డిస్ట్రిక్ట్ క్యాలెండర్ ద్వారా) అందుకుంటారు.

5. అమలు మరియు తదనంతర పరిణామాలు

- మొదటి అపరాధం - పరికరాన్ని జప్తు చేస్తారు. పేరెంట్ నోటిఫికేషన్. హెచ్చరిక. పాఠశాల ముగింపు సమయంలో విద్యార్థికి తిరిగి ఇచ్చేస్తారు.
- రెండవ అపరాధం - పరికరాన్ని జప్తు చేస్తారు. పేరెంట్ నోటిఫికేషన్. హెచ్చరిక. తల్లిదండ్రులకు అందజేస్తారు.
- మూడవ అపరాధం మరియు అంతకుమించి - పరికరాన్ని జప్తు చేస్తారు. పేరెంట్ నోటిఫికేషన్. స్కూల్ సంబంధిత అదనపు పరిణామాలు. తల్లిదండ్రులకు అందజేస్తారు.
- నిబంధనలు పాటించడానికి నిరాకరించడం *(మిడిల్ మరియు హైస్కూల్)*: పెద్దవారు అడిగిన సమయంలో పరికరాన్ని చూపించడానికి నిరాకరించిన వారిని స్కూల్ నుండి సస్పెండ్ చేస్తారు.
    - నిబంధనలు పాటించడానికి ఒక విద్యార్థి అనేకసార్లు నిరాకరించిన పక్షంలో, షెడ్యూల్ చేసిన పాఠశాల రోజులో మొదటి గంటకి ముందే విద్యార్థి తన వ్యక్తిగత, ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన ఎలక్ట్రానిక్ పరికరం(లు) సురక్షిత నిల్వ స్థలంలో (Yondr పౌచ్) ఉంచాల్సి రావచ్చు. అదే రోజు చివరి గంట తర్వాత, Yondr పౌచ్ అన్‌లాక్ చేయబడుతుంది.

6. ట్రైనింగ్ మరియు కమ్యూనికేషన్

విద్యార్థి కమ్యూనికేషన్:

- క్లాస్ రూమ్ పాఠాలు మరియు/లేదా అసెంబ్లీలు ద్వారా ఈ విధానం గురించి విద్యార్థులు శిక్షణ అందుకుంటారు.

కుటుంబానికి తెలియజేయడం:

- ఈ విధానం గురించి హ్యాండ్‌బుక్, స్కూల్ న్యూస్‌లెటర్లు, స్కూల్ వెబ్‌సైట్, WITS హోమ్‌పేజీ, డిస్ట్రిక్ట్ వెబ్‌సైట్, డిస్ట్రిక్ట్ యాప్, డిస్ట్రిక్ట్ క్యాలెండర్ ద్వారా కుటుంబాలకు తెలియజేస్తారు.

- ఈ విధానం గురించి మరియు పరధ్యాన-రహిత పర్యావరణానికి మద్దతు అందించడంలో తల్లిదండ్రుల పాత్ర గురించి స్కూల్ ఇయర్ ప్రారంభానికి ముందే వారికి తెలియజేయబడుతుంది.

ఎడ్యుకేటర్ ట్రైనింగ్:

- స్కూల్ ఇయర్ ప్రారంభంలోని సర్వీస్ రోజుల్లో ఈ పాలసీ గురించి, దాన్ని ఎలా అమలు చేయాలి మరియు తల్లిదండ్రులకి ఎలా తెలియజేయాలనే దాని గురించి ఎడ్యుకేటర్లకు శిక్షణ అందించబడుతుంది.

7. విధానం అమలు మరియు మూల్యాంకనం

- ఆగస్టు 1, 2025 నాటికి డిస్ట్రిక్ట్ ఒక విధానం అమలు చేయాలి
    - ఈ విధానాన్ని తన వెబ్‌సైట్‌లో ప్రచురించాలి - అధికంగా మాట్లాడే 12 భాషల్లో అనువాదాన్ని కూడా అందించాలి
- సెప్టెంబర్ 1, 2026 నాటికి డిస్ట్రిక్ట్ తన వెబ్‌సైట్‌లో జన సంబంధిత డేటాతో సహా, విధానం అమలు గురించి వివరించే వార్షిక నివేదిక ప్రచురించాలి